# కా॥ మహమ్మద్ ఖలీల్‌కు జోహార్లు



**విజయవాడ** నగర సిపిఐ(ఎం-ఎల్) పార్టీ సభ్యుడు ఎమ్.డి.ఖలీల్ (52 సం॥లు) 23-9-17న అకస్మాత్తుగా మృతిచెందాడు. కా॥ఖలీల్ పార్టీ ఆధ్వర్యంలో సాధించుకున్న గిరిపురం కాలనీలో నివసిస్తూ, పార్టీ కార్యకలాపాలలో ఆసక్తిగా పాల్గొనేవాడు. ఆయన తండ్రి మహమ్మద్ ఇస్మాయిల్ గిరిపురంకాలనీ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ కా॥ఖలీల్ గిరిపురం ప్రజలతో సత్సంబంధాలు కలిగి వుండేవాడు.

కా॥ ఖలీల్ మృతిపట్ల విజయవాడ నగర కమిటి సంతాపం వ్యక్తం చేస్తూ, జోహార్లర్పించింది. సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కా॥ కె.కోటయ్య, ఎమ్.భార్గవశ్రీ; ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు కా॥కె.ఏసు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, గిరిపురం ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కా॥ఖలీల్ భౌతికకాయంవద్ద నివాళులర్పించారు. 2-10-17న గిరిపురంలోని కా॥నాగిరెడ్డి భవన్‌లో కా॥ ఖలీల్ సంతాపసభ నిర్వహించి, ఆయనకు జోహార్లర్పించారు.

---

# కార్మిక నాయకుడు కా॥ అబ్రహాంకు జోహార్లు



**గుంటూరుజిల్లా** - తాడేపల్లి మండలం, డోలాస్‌నగర్‌లో 10-9-17 తెల్లవారుఝామున కార్మిక నాయకుడు కామ్రేడ్ వెల్లటూరి అబ్రహాం (62 సం॥లు) మృతిచెందాడు. ఆయన మృతిపట్ల గుంటూరుజిల్లా కమిటి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, జోహార్లర్పించింది.

విప్లవ కార్మికోద్యమ నేత కా॥పాతర్ల నాగయ్యగారి నాయకత్వంలో 1970లలో కా॥అబ్రహాం ఏసిసి సిమెంట్ కంపెనీలో కార్మికునిగా పనిచేస్తూనే కార్మిక, ప్రజాఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కార్మిక రాజ్యస్థాపన లక్ష్యంగా కృషి సాగించారు.

సిమెంట్ కంపెనీ యాజమాన్యం అకస్మాత్తుగా, చట్టవిరుద్ధంగా పరిశ్రమను మూసివేసి వందలాదిమంది కార్మికుల కుటుంబాలను రోడ్లపైకి విసిరి వేయటాన్ని వ్యతిరేకిస్తూ, సిమెంట్ ఫ్యాక్టరీని తెరిపించాలని, తదనంతర కాలంలో కార్మికులకు యాజమాన్యం నుండి రావలసిన బకాయిల చెల్లింపుకోసం కా॥అబ్రహాం చివరివరకూ ఇతర కామ్రేడ్స్‌తో కలసి కృషి సాగించారు.

సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కా॥గుర్రం విజయకుమార్, ఉద్యమ సహచరులు కా॥కొర్రపాటి ఆదినారాయణ, కా॥సింహాద్రి లక్ష్మారెడ్డి, కా॥జగ్గారపు సుబ్బారావు-వివిధ ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు, కార్మికులు ఆయనను స్మరించుకుంటూ జోహార్లర్పించారు.

oooooo